
# ఒకరి పట్ల ఒకరి ఏ విధంగా ప్రేమను చూపెట్టాలో యేసు మరియు ఆయన అపొస్తలులు బయలుపర్చారు

పిల్లలకు బోధించేవారు C5b చదివి అధ్యయనం చేయాలి.

**1. సంఘంలో శరీరంలోని వివిధ అవయవాలవలె కలిసి జీవించడాన్ని విశ్వాసులు ఆనందించేలా వారికి సహాయం చేయడానికి మీ మనస్సును సిద్ధపర్చుకొండి.**

మీ సంఘం "క్రీస్తు శరీరం" అనబడుతుంది ఎందుకంటే...



**ఆ శరీరానికి శిరస్సు యేసే ఎఫెసి. 5:23.**

**కొంత మంది విశ్వాసులకు ఆత్మలను వివేచించగల వరముంటుంది వారు మనకు "కళ్ళ వంటివారు" 1 కొరింథి. 12:10.**

**కొంత మందికి బోధించే వరముంటుంది. వారు శరీరరానికి నోరుగా పనిచేస్తారు. ఎఫెసి. 4:11-12.**

**విశ్వాసులందరినీ పరిశుద్ధాత్ముడు క్రీస్తు యొక్క సార్వత్రిక శరీరంలో భాగంగా చేస్తాడు. 1 కొరింథి. 12:15,27.**

**పరిచర్యచేసే ఆత్మవరం గలవారు మనకు చేతుల వంటివారు 1 కొరింథి. 12:5.**

**సువార్తికులుగా, అపొస్తలులుగా పనిచేసే వరం గలవారు "కాళ్ళ" వలె పనిచేస్తూ సువార్తను నిర్లక్ష్యం చేయబడిన జనాంగాలవద్దకు తీసుకొని వెళ్తారు. రోమా. 10:15; ఎఫెసి. 6:15.**


**ఎఫెసి 4:11-16** చదివి, మనకున్న వరాలవల్ల ఎటువంటి ఫలితాలుండాలని దేవుడు కోరుతున్నాడో తెలుసుకొండి.

- ఒకవేళ ఎవరికైనా సరిగ్గా బోధించగల వరముంటే దాని ఫలితం ఎలా ఉంటుంది? (11,12 వచనాలు)
- ఒకవేళ ఎవరైనా ఒక బోధకుడు కేవలం సమాచారాన్ని మాత్రమే అందిస్తే క్రీస్తు శరీరాన్ని బలపర్చడానికి విశ్వాసులు ఏ పరిచర్యలు చేయాలని, దేవుడు కోరుతున్నాడో వాటిని చేయడానికి వారికతడు సహాయం చేయలేడు. ప్రతి ఒక్కరు తమతమ పరిచర్య చేయాలని ఉద్దేశించడంలో దేవుని యొక్క అంతిమ ఉద్దేశమేమి? (13వ వచనం)
- మన పరిచర్యల ఫలితంగా మనం క్రీస్తు సారూప్యంలోకి ఎదగాలన్న దేవుని ఉద్దేశం ప్రకారం ఒకవేళ ఎవరైనా ఎదగపోతే, శరీరానికి ఏం జరుగుతుంది? (14వ వచనం)
- ఎప్పటికీ క్రొత్త వెంట పరుగెత్తే శిశువులుగా ఉండిపోకుండా, విశ్వాసులందరూ శరీరంలోని వివిధ అవయవాలు ఒకదానితో ఒకటి సహరించుకొని పనిచేసినట్టుగా కలిసి పనిచేయాలి. శరీరంలోని అవయవాల మధ్య ఎవరు సమన్వయకర్తగా పనిచేస్తారు? (15,16 వచనాలు)

**క్రీస్తు సమన్వయకర్తగా ఉండగా, ఒకరికొకరు పరిచర్యలు చేయడానికి విశ్వాసులు సిద్ధపడాలి.**

ఒకరినొకరు పరిచర్య చేయడానికి రోమా 12వ అధ్యాయం చదివి క్రొత్త నిబంధన నిర్దేశించిన విధానంలో పరిచర్య చేయడానికి విశ్వాసులు ఏ విధంగా సిద్ధపడవచ్చో తెలుసుకొండి.

- తమ వరాలను విశ్వాసులు సరియైన విధానంలో ఉపయోగించగలుగునట్లు దేవుడు వారిలో దేనిని రూపాంతరం చెందించాలి? (2వ వచనం)
- ఒకరికొకరు పరస్పరం సేవచేయాలంటే "ఒకరికొకరు నియమాలను" అభ్యాసం చేయాలి.



- విశ్వాసులు వివిధ మార్గాలలో "ఒకరికొకరు" పరిచర్య చేసుకోవాలని దేవుడు సుమారుగా 50 సార్లకన్నా ఎక్కువగా క్రొత్త నిబంధనలో ఆజ్ఞాపించాడు–అంటే బోధించడం, బలపర్చడం, ఆదరించడం ఒకరి భారాలనొకరు భరించడం, ఒకరినొకరు సరిదిద్దుకొని ఒకనొకరు క్షమించడం, ఒకరితో ఒకరు తప్పును ఒప్పుకోవడం మొదలైనవి.

- క్రింది ఉదాహరణలు చదివి, ఎడమ వైపున ఉన్న అక్షరాలను కుడివైపున ఉన్న "ఒకరినొకరు" ఆజ్ఞతో జతపర్చండి.

| | |
|---|---|
| **a)** ఆది.కా. 33:1–10–తమ తండ్రియొక్క ఆశీర్వాదాలను దొంగిలించిన తన సోదరుడైన యాకోబును హతమార్చాలని ఏశావు అనుకొన్న చాలా సంవత్సరాల తర్వాత ఆదికాండం 27 | ఒకరి కొకరు బోధించుట రోమా 14:14; కొలస్సి 3:16 |
| **b)** నెహెమ్యా 4:16–21. బబులోను చెరనుండి తిరిగి వచ్చిన యూదులు యెరూషలేం గోడలను తిరిగి కట్టనారంభించారు. | ఒకరితో ఒకరు కలిసి పనిచేయుట 1 కొరింథి. 3:9; 2 కొరింథి. 6:1 |
| **c)** అపొస్తులుల కార్యములు 18:24–28 | ఒకరి కొరకొకరు ప్రార్థించుట యాకోబు 5:16 |
| **d)** కొలస్సయులకు 1:1–4 మరియు 4:2–4 | ఒకరినొకరు క్షమించుట ఎఫెసి. 3:14; 4:32; కొలస్సి. 3:13 |

(జవాబులు a=క్షమాపణ; b=కలసి పనిచేయుట; c=బోధించుట; d= ప్రార్థించుట)

"దేవుని కుటుంబంలో ఒకరికొకరు పరిచర్యచేసుకోవడం" అనే పాఠంలో (C5b) సుమారుగా 50 "ఒకరికొకరు" ఆజ్ఞలుంటాయి.

**2. వారమంతా విశ్వాసులందరూ ఒకరికొకరు ఏ విధంగా పరిచర్య చేసుకోగలరో ప్రణాళిక తయారు చేయండి.**

స్థానిక ఆచారాలకు మరియు అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

- ప్రార్థించి, సలహాలను, సూచనలను ఇచ్చి ఒకరికొకరు పరిచర్య చేయడానికై ఒకరి గృహాల నొకరు దర్శించాలి.
- మీ గృహంలో ఇతరులకు అతిథ్యమివ్వాలి తమకు తెలియకుండానే కొందరు దేవదూతలకు ఆతిథ్యమిచ్చారు. (హెబ్రీ. 13:2)
- సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలలో కలిసి పనిచేయండి.
- ఆరాధన తర్వాత పాటలుపాడి దేవునివాక్యం అధ్యయనం చేయడానికి చర్చించడానికి యౌవనస్థులకు సమయ మివ్వండి.
- అనారోగ్యంగా ఉన్నవారి ఇండ్లకు మరియు దుఃఖిస్తున్నావారి ఇండ్లకు వెళ్ళి వారితో కలిసి ప్రార్థించడం.
- సత్సంబంధాలను పెంపొందించుకోవడానికి అప్పుడప్పుడు విందులను వినోదాలను ఏర్పాటు చేయండి.
- వినోద యాత్రలకు తీసుకొని వెళ్ళండి.
- ఆటల, పోటీలు, ముఖ్యంగా యౌవనస్థులకు ఏర్పాటు చేయాలి.
- ఇతరులు తమ గృహాలను మరమ్మత్తు చేసుకోవడానికి సహాయపడండి లేక ఇతర అవసరాలు తీర్చండి.

**3. ఆరాధన సమయమందు విశ్వాసులు ఒకరికొకరు పరిచర్య చేసుకొనునట్లు సహాయపడుము.**

అనేకరీతులుగా ప్రజలు ఒకరికొకరు సేవ చేసుకొనునట్లు ఆరాధనసమయమందు మనము సహాయము చేయగలము. కేవలము మీ గుంపుకు సరిపోవు పద్ధతినే ఉపయోగించుము మరియు ప్రజలయొక్క పరిసర పరిస్థితిని గూడ గమనించుము. ఈ ఉదాహరణలు ఆలోచించుము:

- ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో గుంపులుగా ఏర్పరచి ఒకరికొరకు ఒకరు వారు ప్రార్థించుకొననిమ్ము. వారు తమ పనిని కలిసిమెలసి ప్రణాళిక చేసుకొననిమ్ము మరియు క్రీస్తును సేవించుటకు ఒకరికొకరు సహాయము చేసుకొననిమ్ము.
- కొన్ని సమాజముల యొక్క చిన్న గుంపులు వారములో వేరు వేరు సమయములందు కలుసుకొందురు, ఆవిధంగా వారు పాల్గొనటకు ఒక సమయమును కనుగొందురు. ఇతరులు వారములో ఒక్కసారి మాత్రమే కలుసుకొందురు. ఈ సందర్భములో చిన్న గుంపులను కలిసికొనుటకుకూడ సమయమును చేర్చుకొనవలెను. ముఖ్యమైన ఆరాధన సమయములో విశ్వాసులు క్రీస్తును ఎలా తెలుసుకొనగలిగినారో సాక్ష్యములు చెప్పవలెను, స్వస్థతలను చెప్పవలెను, మరియు సమాజముకు ఉత్సాహకరమైన ఇతర విషయములు కూడ చెప్పవచ్చును.

**4. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం తయారు చేసుకొండి.**

పాఠం మొదటి భాగంలోని అంశాల నుండి మీరేం నేర్చుకొన్నారో వివరించండి.

- మనం “క్రీస్తు శరీరం” అని ఎందుకు పిలువబడతాము?
- అన్ని పరిచర్యల ఫలితంగా ఏం జరగాలని దేవుడు కోరుతున్నాడు ఎఫెసి 4:11–16 తెలుపుతుంది?
- దేవుడు మన హృదయాలను రూపాంతర మొందించడానికి సహకరించడం ద్వారా ప్రేమ పరిచర్యకు సిద్ధపడవల్సిన ఆవశ్యకత (రోమా 12:1–2)
- మనం ‘ఒకరికొకరు’ పరిచర్య చేసుకోవడం ద్వారా ఏ విధమైన సంబంధాలు ఏర్పడాలని దేవుడు కోరుతున్నాడు?

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నాటికను పెద్దల ముందు ప్రదర్శించడానికి అనుమతించండి. తర్వాత వారు పెద్దలను ప్రశ్నలు కూడా అడగవచ్చు.

**కంఠత వాక్యం :** యోహాను 13:34.

వారమంతా చేయాలని మీరు రూపొందించిన కార్యక్రమాలను ప్రకటించండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి, యేసు తాను మరణించడానికి ముందు రాత్రి తనశిష్యులతో అత్యంత సన్నిహితమైన సహవాసంలో గడిపాడని వివరించండి. వారు యూదుల ఆచారాన్ని అనుసరించి, పస్కా బలి విందులో పాల్గొంటున్నారు. అది పాత నిబంధనలో అత్యంత పవిత్రమైన పండుగ, ఇప్పుడు మనం దానిని ప్రభురాత్రి భోజనంగా ఆచరిస్తున్నాం.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా కూడి, ప్రార్థించి ప్రణాళికలు నిర్ధారించుకోవాలి. మరియు ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net